సీఎం సభను విజయవంతం చేయండి : వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన

విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలో భూ తగాదాలు లేని గ్రామాలను త్వరలోనే చూస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయం ఆవరణలో జిల్లా వైసిపి సమావేశం ముఖ్య నేతలతో నిర్వహించారు. ఈ సంధర్భంగా మాజీ మంత్రి, కృష్ణదాస్ మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష(రీ సర్వే) పథకంలో భాగంగా ఈనెల 23వ తేదీన జిల్లాలో భూ రికార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుడుతున్నారని తెలి పారు. రాష్ట్రంలో మొదటిసారిగా జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడులో భూ సర్వే కార్యక్రమాన్ని తాను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించటం ఎంతో అదృష్టంగా భావి స్తున్నానని అన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నామని, రెండో విడతకు సంబంధించి నరసన్నపేట నియోజకవర్గంలో రూ.1000కోట్ల ఖర్చుతో రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా చేపట్టే ఈ కార్యక్రమం అన్ని పార్టీలు, అన్ని కుల, మత, వర్గాలు హర్షించే విధంగా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై, తమ హర్షాన్ని తెలియచేసి, జగన్మోహన్‌రెడ్డిని దీవించాలని కోరారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించే వేదికను కృష్ణదాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, దువ్వాడ శ్రీనివాస్, పాతపట్నం ఎమ్మెల్యే, రెడ్డి శాంతి, మాజీ కేంద్ర మంత్రి, డా.కిల్లి కృపారాణి, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్, అంధవరపు సూరిబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, ముద్దాడ బైరాగినాయుడు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, వంగ బావాజీనాయుడు, రాజాపు అప్పన్న, చీపురు కృష్ణమూర్తి, కణితి కృష్ణారావు వున్నారు.

శ్యామలరావు సేవలు మరవలేనివి

విశాలాంధ్ర - పలాస : ప్రతి ఒక్కరికి అప్యాయంగా, గౌరంగా చిరనవ్వులతో పలకరించే వ్యక్తి తెలగ కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చిన్నూతల శ్యామలరావు అని సంఘం అధ్యక్షులు శీలం రూప్‌సుందర్ అన్నారు. ఈ నెల 10వ తేదీన పలాస మండలం లక్ష్మీపురం టోల్‌ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్యామలరావు మృతి చెందడంతో తెలగ కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంతాప సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామల రావుకు పలాసలో కాకుండా జిల్లాలో మంచి పేరు ఉందని, ఆయన సంఘంలో కాకుండా ఉద్యోగంలో కూడా మంచి వ్యక్తిగా పేరు సంపాధించారని అన్నారు. కార్యక్రమంలో రొక్కం సూర్యప్రకాష్, ఎంపిటిసి గున్నయ్య, వాసు, బాబ్జీ, బి.శ్రీనివాస్, ప్రతాప్, మన్మధరావు, రమేష్, రాజుల, మూర్తిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర - రేగిడి : రేగిడి ఆముదాల వలస మండలంలోని అక్కన్న అగ్రహారం గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా 97వ జన్మదినోత్సవ సందర్భంగా నియోజవర్గ స్థాయి విద్యార్థులకుఆరు రకాల పోటీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికిచెందిన పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనంతా అవినీతిమయం : ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - మందస : వైసీపీ పాలనంతా అవినీతి మయమైందని శ్రీకాకుళం ఎం.పి కింజరాపు రామ్మోహన నాయుడు అన్నారు. సోమవారం మండలంలో బాహడపల్లి, మందస గ్రామాల్లో బాధుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎం.పి రామ్మోహనాయుడు మాట్లాడుతూ ప్రజల మీద పన్నుల భారంతో బాధి దోచుకొని కనిపించిన వాటికి పిచ్చి రంగుల వేయడానికి తప్పా అభివృద్ధి శున్యమని, ఎప్పుడో ఇచ్చిన ఇందిరాకాలని, ఎన్‌టీఆర్ కాలనీలకు ఇప్పుడు వన్ టైం సెటిల్మెంట్ చేయడం ఏమిటని, చెత్తపై పన్నులు వేయడం, కరెంట్ బిల్లుపై విచ్చలవిడిగా చార్జీలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని అన్నారు. మూడున్నర సంవత్సరాలు పాటు ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గౌతు శిరీషా, వజ్జ బాబూరా వు, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, లొడగల కామేష్, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, దాసరి తాతారావు, బి.కర్రయ్యలు పాల్గొన్నారు.

చైల్డ్‌లైన్‌పై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - కాశీబుగ్గ : చిన్నారులు చైల్డ్‌లైన్ గురించి తెలుసుకోవాలని పలాస ఎం.ఇ.వో సి.హెచ్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పలాస సబ్ సెంటర్‌లో చైల్డ్‌లైన్ సె దోస్తీ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ సె దోస్తీ పోస్టర్‌ను ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల కోసం తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ట్రాఫికింగ్‌కు గురవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లల రక్షణ, సంరక్షణ కోసం 1098 నెంబరు సంప్రదించిరక్షణ పొందాలని వివరించారు. కార్య క్రమంలో చైల్డ్‌లైన్ సభ్యులు డి.రమ, డి.జగదీశ్వరి, కె.సునీత, ఉపాధ్యాయులు అప్పలరాజు, శేషగిరిరావులు పాల్గొన్నారు.

అధికారులు 'జగనన్న గోరుముద్ద' పరిశీలన

విశాలాంధ్ర - ఆమదాలవలస : జగనన్న గోరు ముద్ద పథకం అమలను పర్యవేక్షించదానికి వచ్చిన అకాడమిక్ ఎండ్ నాన్ అకడమిక్ ఎం.ఈ.ఓ, మండల విద్యాశాఖ అధికారి డి.రామారావు, వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పి. కూర్మా రావు వెదుళ్ళ వలస జిల్లా పరిషత్ పాఠశాలలో పిల్లలతో కలిసి జగనన్న గోరు ముద్ద పథకం మధ్యాహ్న భోజనం గురించి పిల్లలతో మాట్లాడుతూ కలసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, పేరెంట్స్ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వరరావు, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ 'స్పందన'కు 15 అర్జీలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. అదనపు ఎస్పీలు కె.శ్రీనివాసరావు, టి.పి.విఠ లేశ్వర్‌లు సోమవారం జిల్లా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఆయా అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, ఫిర్యాదు దారులను న్యాయం చేయాలని ఆదేశించారు.

మత్స్యకారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రమైన కవిటి లోల్ల నారాయణ మూర్తి కళ్యాణ మండపంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన నాయకులు లోల్ల రాజేష్ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్య కారులకు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు సోమవారం కవిటి మండల పరిధిలో అనుభవజ్ఞులు అయిన ముగ్గురు మత్స్య కారులు బడే రామమూర్తి, బడే భీమరాజు, మూస కుర్మరావు లను రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లోళ్ళ రాజేష్ మాట్లా డుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మత్స్యకారుల పట్ల ఉన్న నిబద్దతను గుర్తు చేసుకుని నిరంతరం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలో ఖాళీగా ఉన్న 9 వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఎంపీడీవో బొడ్డేపల్లి శైలజ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ హిర మండల మునకు ఒకటి, తుంగ తంపర రెండు, మహాలక్ష్మి పురం రెండు, కొండ రోగాలు రెండు, పింద్రువాడ రెండు వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటికి దరఖాస్తుల స్వీక రణకు 22వ తారీకు చివరి తేదీ అని, 23, 24 ఇంటర్వ్యూలకి ఎంపికైన వారు డిసెంబర్ నుండి విధుల్లో చేరే అవకాశాలున్నాయన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తులను కార్యాలయానికి గాని, ఆన్లైన్లో గాని అందజేయాలని ఆమె కోరారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రభుత్వం రైతులకోసం ప్రతీ గ్రామ సచివాలయంలో ఒక రైతుభరోసా కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు కావాల్సి అన్ని సేవలు, పథకాలు తద్వారా అందిస్తున్నాయని దీనిపై రైతులు అవగాహన పెంచుకోవాలని పశు సంవర్ధకశాఖ డీడీ డాక్టర్ జయరాం, స్థానిక ఏడీ డాక్టర్ మంద లోకనాథంలు అన్నారు. పశువిజ్ఞాన బడి కార్యాక్రమంలో భాగంగా సోమవారం మేజరు పంచాయతీ పరిధిలోగల సచివాలయ అవరణలో ఉన్న రైతుభరోసా కేంద్రంలో ప్రభుత్వ పథకాలు పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చేయూత ద్వారా 45 సంవత్సరాలు దాటిన మహిళలకు ప్రతి యేడాది రూ. 18,500లు వారి ఖాతాలలో జమ చేస్తుందని వాటిని ఇంటి, సొంత ఖర్చులకు వాడుకోకుండా పాడి పశువులు, గొర్రెలు, మేకలు తదితరవాటిని కొనుగోలు చేసి వారి ద్వారా ఆర్ధికంగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వరరావు, రైతుభరోసా సిబ్బంది, సచివాలయ అధికారులు పాల్గొన్నారు

ప్రమాద బాధితులను సాయికుమార్ పరామర్శ

విశాలాంధ్ర - రణస్థలం : మహంతిపాలెం గ్రామంలో ఇటీవల జాతీయ రహదారి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా అదపాక జనక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కూలీలు నాసర రాములు, కోరాడ లక్ష్మి, అలాగే అదే గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ కార్యకర్త వనము చిన్నమ్మడు భర్త వనము లక్ష్మము ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో మండల పార్టి అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, సర్పంచ్ గొర్లె అప్పలనర్సునాయుడు, ఎంపీటీసీ మహంతి చిన్నరామునాయుడు, గొర్లె రామునాయుడు, వైస్ సర్పంచ్ కొండు అప్పలసూరి, పొడుగు మల్లేష్, నడుపూరి రాంబాబు, వార్డు మెంబర్ కోరాడ పండోడు, కెల్ల అశిరినాయుడు, వైస్సార్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్ బిల్లులు తక్షణం చెల్లించండి

విశాలాంధ్ర - జలుమూరు : ప్లాంటేషన్ నిర్వహణ బిల్లులను తక్షణం చెల్లింపులు చేయాలని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టి రాజు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జలు మూరు మండలంలో సురవరం పంచాయతీ పరిధిలో ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా చేపట్టిన మొక్కల పెంపకం పనులు నిర్వహణ ఎప్పటికప్పుడు పరిశీలించి క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలను సిబ్బంది తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పనుల వద్ద నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో పీడీ వెంట ఏపిఓ నారాయణరావు, ఈసీ అప్పలస్వామి ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా బుక్కా యుగంధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం కలెక్టరేట్ : ఇటీవల జిల్లా పార్లమెంటరీ బీసీ సెల్ సోషల్ మీడియా విభాగం కో ఆర్డినేటర్ నియమితులైన బుక్కా యుగంధర్‌ను శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గుండ లక్ష్మీదేవిలు అభినందించారు. బీసీ సెల్ సోషల్ మీడియా విభాగం మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ ప్రతిష్ఠతకు రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా బుక్కా యుగంధర్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఇప్పిలి తిరుమలరావు ఉన్నారు.

400 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం డోకులపాడులో కబోర్డు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో వైద్యులు సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పి.రాజు, వై.పాపారావు, వద్ది సరిత కరుణాకర్, పుక్కళ్ల రామచంద్రలు పాల్గొన్నారు.

ఆరబిందో ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - రణస్థలం : మండలం, పైడిభీమవరం అరోబిందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కార్పొరేట్ సామజిక బాధ్యత లో భాగంగా సోమవారం పైడిభీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 750 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అరబిందో ఫార్మా ప్రతినిధులు యు. యన్. బి రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్. ఆర్ డిపార్ట్మెంట్ యస్. ఆర్ రాజా రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కమలాకర్ రెడ్డి, పైడిభీమవరం గ్రామం మాజీ సర్పంచ్ లంకలపల్లి ప్రసాద్ రావు మరియు పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యు.యన్. బిరాజు మాట్లాడుతూ అరబిందో ఫార్మా ఎన్నో అభివృద్ధి కార్యక్రమములు చేస్తున్నదని గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి, త్రాగునీటి సరఫరా కార్యక్రమములకు, విద్య అభివృద్ధికి, వైద్య సదుపాయాల కల్పనకు అరబిందో ఫార్మా సీ. యస్. ఆర్ నిధులను వెచ్చిస్తున్నట్టు తెలియజేశారు. గతం లో కూడా ఈ పాఠశాలకు ఆటస్థలం ప్రాంగణం, ప్రహరీ గోడ నిర్మించినట్లు తెలియజేశారు.

జోగేశ్వరరావుకు డాక్టరేట్

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన బైపల్లి జోగేశ్వరరావుకు ఆంధ్రా యూనివర్శిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. జోగేశ్వరరావు ఆంధ్రా యూనివర్శిటీలో కంప్యూటర్ సైన్స్ మరియు సిస్టం ఇంజనీరింగ్ విభాగంలో విద్యను అభ్యసించారు. డాక్టరేట్ రావడం పట్ల విద్యార్థి తండ్రి బైపల్లి అప్పలస్వామి, బంధువులు, ఎర్రముక్కాం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జరజాంలో పొలంబడి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని జరజాం పంచాయతీ గొలివివానిపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇలా రైతులు వ్యవసాయ క్షేత్రాల వద్ద పొలంబడి కార్యక్రమం నిర్వహించడం వలన రైతులకు తమ పొలాల్లో పూర్తిగా పంటలలో వచ్చే తెగుళ్ల అలాగే ఇతర పురుగులు ఏ ఏ దశలో ఎలా అరికట్టాలో వాటి నివారణ చర్యలు పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఏవిధంగా చేయాలో అవగాహన అనేది వస్తుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రేవతి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, జగన్, ఎంపిటీసి సభ్యులు సీరపు శ్రీరామ్మూర్తి, గొలివి రామకృష్ణలు పాల్గొన్నారు.

అస్తవ్యస్థంగా గొల్లపుట్టుక రహదారలు..

రాళ్లు తేలిన రోడ్డుతో ప్రయాణికుల పాట్లు

విశాలాంధ్ర - కంచిలి : మండలంలోని జాడుపుడి పంచాయితీ గొల్లపుట్టుగ గ్రామం నుంచి జాతీయ రహదారిని కలిపే రోడ్డుపై రాళ్లు తేలిపోవడంతో ప్రయాణికుల అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హాయం లో మంజూరు అయిన ఈ రోడ్లు ఇప్పటికీ పూర్తి కాకపోవడం తో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం మారిన రోడ్డు దుస్థితి అలానే ఉంది. బీటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడంతో రాళ్లు తేలిపోయాయని, పలుమార్లు ద్విచక్ర వాహనదారులు పడిపోయి గాయాలు అయ్యాయని స్థానికులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అత్యసర వాహనాలు అంబులెన్స్ , అగ్నిమాపక వాహనాలు గ్రామంలో కి వెళ్ళలేక పోతున్నాయి. పలు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తారు.

మత్స్యకారుల సంక్షేమమే మా లక్ష్యం

ఎమ్మెల్యే అశోక్, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

విశాలాంధ్ర - సోంపేట : మత్స్యకారుల సంక్షేమమే తమ లక్ష్యమని అందుకు అన్ని వేళలా వారికి అండగా ఉంటామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే, వైకాపా ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ పేర్కొన్నారు. ఈ మండలం రామయ్యపట్నం గ్రామంలో సోమవారం జరిగిన ప్రపంచ మత్స్యకార ఐక్య దినోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు ఒకే వేదికపైనుంచి మాట్లాడారు. ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఇతోధికంగా కృషి చేసిందని అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గంగా జీవిస్తున్న మత్స్యకారుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపేందుకు పలు విధాలుగా ప్రయత్నాలు జరిగాయని వివరించారు. మత్స్యకార గ్రామాలైన రామయ్యపట్నం, గొల్లగండి మధ్య రహదారి నిర్మాణానికి గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కృషి చేసి వ్యవహారం ఒక కొలిక్కి తెచ్చామని, అటవీశాఖ ప్రాంతమంటూ ఆ శాఖ అధికారులు కొర్రీలు వేసినప్పటికి వాటన్నింటిని సర్దుబాటు చేస్తూ రహదారి నిర్మాణం ప్రారంభించే సమయానికి వైకాపా ప్రభుత్వం రావడంతో రహదారి పనులు యధావిధిగా నిలిచిపోయాయని అన్నారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికి రహదారి నిర్మాణం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని ప్రశ్నించారు. వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎక్కడా ఎటువంటి లోటు రానీయకుండా వారి సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు మాట్లాడుతూ గొల్లగండి, రామయ్యపట్నం రహదారి నిర్మాణానికి మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేపట్టి జిల్లా కలెక్టర్ ద్వారా, అటవీశాఖ ద్వారా అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. బట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు, జెడ్పీటిసి ప్రతినిధి తడక జోగారావు, రాష్ట్రమత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, మాజీ జెడ్పీటిసి సూరాడ చంద్రమోహన్, నిట్ట గోపాల్, కాయ భీమసేన్ తదితరులు పాల్గొన్నారు.

పనివేళల్లో మూసివున్న పోస్ట్ ఆఫీస్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి పోస్ట్ ఆఫీస్ ఆమదాలవలస హెడ్ ఆఫీస్ పరిధిలో వుంది. పోస్ట్ మాస్టర్ బగాది అప్పలనాయుడు, పోస్ట్ మెన్ పొట్నూరు సత్యనారాయణ. వీరు స్థానికులు అవ్వటం వలనవారికి నచ్చిన సమయాల్లో తెరుస్తున్నారని స్థానికులు అంటున్నారు. వీరికి స్థానికంగా పలుకుబడి ఉండటం వలన వీరి అవసరాలకు వీరు ఆఫీస్ మూసికొని పోతుంటారు. పోస్టల్ అధికారి సొంత నివాసం కావడంతో ప్రభుత్వం అద్దె ప్రాతిపదికన చెల్లించిన మొత్తాలను అలానే పడుతున్నాయి. వీరిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులు కూడా కన్నెత్తి చూడకపోవడం విశేషం. నిత్యం ఇదే పరిస్థితి అత్యవసర పోస్టల్ పనులు ఉంటే తప్పనిసరి ఎల్ ఏన్ పేట లేద ఆమదాలవలస పోవాలిసిందే. పోస్టల్ డిపాజిట్లు ఇతర పనిపై ఎప్పుడు వెళ్ళినామో ఆఫీస్ మూసి ఉంటుందని వారు అంటున్నారు. పోస్టల్ సిబ్బంది తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమం,అభివృద్ధికి పెద్ద పీట

జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్.

విశాలాంధ్ర - కవిటి : సంక్షేమం అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయసాయిరాజ్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని బెలగాం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్సీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా గడప వద్దకే చేరుతుందని ఒక్క వైసీపీ ప్రభుత్వానికే ఈ ఘనత చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రినింగ్ బ్యుటిఫికేషణ్ చైర్మన్ నర్తు రామరావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్,దుక్క లోకేస్వర రెడ్డి, కవిటి, కంచిలి మండలాల ఎంపీపీలు కడియాల పద్మ, పైలా దేవదాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ,సర్పంచ్ మద్దిలి అన్నపూర్ణ, సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు, నెహ్రు, మురపల లచ్చయ్య, పలికిల జయరాం,బడ్డాయి మురళి, బీన డిల్లిరావు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి నేను ఆదుకుంటా : ఎంజీఆర్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ఎవరికి ఎక్కడ ఎటువంటి కష్టం వచ్చినా అధైర్య పడకండని నేనున్నానని ఆదుకుంటానని దేశం పార్టీ నాయకులు, సామాజికవేత్త మామిడి గోవిందరావు అన్నారు. మెలియాపుట్టి మండలం లోగల వెంకటాపురం పంచాయతీ పరిధిలోని ఎగుబందపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన బాధిత కుటుంబీకులకు సోమవారం నాడు గ్రామన్ని సందర్శించి అగ్ని ప్రమాదం ఎలా సంభవించింది వివరాలు అడిగి తెలుసుకుని బియ్యము, నగదు బట్టలు తదితర వాటిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అగ్ని ప్రమాద బాధితులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అగ్ని ప్రమాద బాధ్య తలకు బియ్యము నగదు బట్టలు అందిస్తూనే భవిష్యత్తులో ఎవరికి ఎక్కడ ఎటువంటి అవసరం ఉన్న నన్ను కలిస్తే మీ సమస్య పరిష్కా రానికి తన వంతు సహకారం ని తెలియజేస్తూనే బాధితులు నిర్మాణం చేపడితే నా వంతు సహకారం ఉంటుందన్నారు. ఆయనతో పాటు పట్టుపురం ఎంపిటీసి ప్రతినిధి నంబాల వెంకటరావు, జి.శ్రీనివాసరావు, సనపల తిరుపతిరావు, జమ్మాన బైరాగి, కవిటి రామస్వామి, వరిశి భీమారావు, ఎన్. సోమేశ్వర్ రావు, కె.కృష్ణమాచార్య, అరుబోలు దశరథ, పోతు రాజు శ్రీధర్, అంపిలి పోలినాయుడు, వావిలపల్లి వెంకట రావు, కలిశెట్టి వేణుగోపాల్, యలకల వాసుదేవరావు పాల్గొన్నారు.

చెరువులో మునిగి సచివాలయ ఉద్యోగి మృతి

మోహన్ (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర - పొందూరు : పొందూరు కాశీ విశ్వే శ్వర దేవాలయం వద్ద గల గుంట్రోతు దొంగయ్య మంచినీటి కోనేరులో మునిగి లావేరు మండలం గుర్రాల పాలెం సచివాలయం లైన్మెన్ గోరు మోహన్ 21 మృతి చెందాడు. సోమవారం ఉదయం స్నానం కోసం స్నేహితులతో కలిసి చెరువులోకి దిగాడు. దిగిన క్షణాల్లో మోహన్ మునిగిపోవడంతో కేకలు వేశాడు స్నేహితులు చేయి పట్టుకుని పైకి లాగెందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈత రాకపోవడంతో కేకలు వేయడంతో సమీపంలో ఉన్నవారు వచ్చి చెరువులు దిగి 10 నిమిషాల్లోనే బయటకు తీశారు. ప్రాణం ఉందేమోనని హుటా హుటిన రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలియడంతో పొందూరు ఎస్సై లక్ష్మణరావు సంతకవిటి, రాజాం పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. పోలీసులు అందించిన వివరాలు మేరకు మృతుడు తల్లిదండ్రుల చిన్నారావు కుమారిల పెద్ద కుమారుడైన గోరు మోహన్ ఈ ఏడాది జనవరిలో సచివాలయ జూనియర్ లైన్మెన్ ఉద్యోగానికి ఎంపికై గుర్రాల పాలెం లో విధులు నిర్వహిస్తున్నారు. మృతుడి సొంత గ్రామం బొద్దురు, తాతగారు ఊరైన పొందూరులో తీవ్ర విషాదఛాయలు అమలుకున్నాయి.

మత్స్య కారుల సంక్షేమ, అభివృద్ధికి కృషి : ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : మత్స్యకారులు సంక్షేమము అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం యం.సున్నా పల్లి గ్రామంలో మత్స్యకార సామాజిక సంస్కృతి సమితి అధ్యక్షుడు సూరాడ జోగారావు, లింగుడు పంచాయతీ సర్పంచ్ తయ్య నారాయణ అధ్యక్షుతన, ప్రపంచ మత్స్య కార దినోత్సవం నిర్వహించారు. అంతకుముందు సున్నాపల్లి వీదుల్లో సముద్రం మాజీవనం, తీరం మాహక్కు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేసుకుంటూ, గంగమ్మతల్లికి పూజలు నిర్వహించారు. అనంతరంనిర్వహించిన సమావేశంలో దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ, మత్స్యకారులు చేపలు నిలువ చేయడానికి కోల్డ్ స్టోరేజీలు ఎర్పాటు చేస్తామని అన్నారు. జగన్నాథపురంలో మినీ జెట్టి ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. మత్స్యకారులుకు సబ్సిడీపై వలలు, తెప్పలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం దివ్వల మాధురి ట్రూప్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ ల్ నక్క చింతామణి భీమారావు, ,మత్స్య కార సొసైటీ అధ్యక్షుడు వంక దామోదర్, మత్స్య సామాజిక సాంస్కృతిక సమితి నాయకులు లండ రుద్ర మూర్తి, మైలపిల్లి శ్రీనివాసరావు, జోగి రాములమ్మ, సూరాడ వెంకటేష్, గోపీనాథ్ బెహరా, సూరాడ రాజారావు, వంక కోర్లయ్య తదితరలు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలి : కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లాలోని మత్స్యకారుల ఆర్థిక, జీవన స్థితిగతులు పూర్తిగా మెరుగుపడాలని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మత్స్యకారులకు హామీ ఇచ్చారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకలు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించగా, జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మత్స్యకార భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, పరికరాల పంపిణీ వంటివి మంజూరు చేస్తున్న సంగతిని గుర్తుచేశారు. మత్స్యకార విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాఠశాల, కళాశాల కావాలని సంఘ సభ్యులు తెలిపారన్నారు. జిల్లాలో మత్స్య శాఖ మంత్రి ఉన్నారని, వారి ద్వారా మత్స్యకారులకు అవసరమైన వాటిని చేకూర్చే దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శిమ్మ నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన జిల్లామనదన్నారు. ఇక్కడ మత్స్య సంపద ఎక్కువగా ఉందని, అయితే మార్కెటింగ్ అవగాహన లోపంతో మత్స్యకారులు అభివృద్ధి చెందడం లేదన్నారు.అందుకే మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగు

పరిచేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్నామని అన్నారు.అందులో భాగంగా మత్స్యకారుల జీవితాలు మెరుగుపడేలా ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీ ద్వారా మత్స్యకారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మత్స్యకార భరోసా, ఇన్సూరెన్స్, సబ్సిడీ, మత్స్యకార పరికారాల పంపిణీ వంటివి చేపట్టడం జరుగుతుందన్నారు. తొలుత వివిధ రంగాల్లో సేవలు అందించిన మత్స్య కార్పొరేషన్ డైరక్టర్లు మైలపల్లి మహాలక్ష్మి, బర్రి తోటమ్మ, బెనియ విజయలక్ష్మి, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బోర్డ్ డైరక్టర్ బడే రాంబాబు, రాష్ట్ర సాంస్కృతిక సమాఖ్య డైరక్టర్ లండ ఎర్రయ్య, వైస్ ఎం.పి.పిలు వంక రాజు, మైలపల్లి కామరాజు, కుందువానిపేట సూర్యం, డి.లక్ష్మయ్య తదితరులకు దుశ్శాలువ, జ్ఞాపిక, పుష్ప గుచ్ఛం అందించి కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు పి.వి.శ్రీనివాసరావు, మత్స్య కార్పొరేషన్ డైరక్టర్లు మైలపల్లి మహాలక్ష్మి, బర్రి తోటమ్మ, భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ బోర్డ్ డైరక్టర్ బడే రాంబాబు, రాష్ట్ర సాంస్కృతిక సమాఖ్య డైరక్టర్ లండ ఎర్రయ్య, వైస్ ఎం.పి.పిలు వంక రాజు, మైలపల్లి కామరాజు, కుందువానిపేట సూర్యం, డి.లక్ష్మయ్య, వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయుకులు చింతపల్లి సూర్యనారాయణ, న్యాయవాది, మైలపల్లి నర్సింహమూర్తి, మైలపల్లి త్రినాథ్, మైలపల్లి నర్సింగరావు, ఇద్ది పాపయ్య మాష్టర్, మైలపల్లి పోలీసు, న్యాయవాది, మూగి గురుమూర్తి, న్యాయవాది, కారి అప్పారావు, న్యాయవాది సూరాడ కన్నబాబు, మైలపల్లి పోలీసు, సొసైటీ అధ్యక్షుడు, కొండా సింహాచలం దుమ్ము అశోక్, వారాది యర్రయ్య, పుక్కళ్ల శ్రీను వాసరావు, అమర లక్ష్మణరావు, పేర్ల లక్ష్మణరావు, గుంటు శ్రీనివాసరావు, గణగల్ల మూర్తి, పుక్కల్ల సూరిబాబు, పుక్కళ్ళ అప్పలరాజు, గనగల్ల రవి, గంగాడ రామారావు, మైలపల్లి కృష్ణ మాగుపల్లి అప్పారావు, చింతపల్లి మూర్తి, దాసరి లక్ష్మణరావు, వారది మహందాత, మూగి సీతా రామమూర్తి, రాయితి తోటయ్య, పెరుమాళ్ రమణ, కొడ లక్ష్మణ్, చీకటి తేజేశ్వర్, కృష్ణ, కరుకు రమేష్, మైలపల్లి నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

జీడిపుట్టుగలో ఉచిత వైద్య శిబిరం

160 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం జీడిపుట్టుగగ్రామంలో సోమవారం జెమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. 115 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. 47 మందికి ఇసీజీ పరీక్షలు చేశారు. 160 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చైల్డ్ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైద్యులు స్వరూప్, ఠాగూర్, ఉపసర్పంచ్ హైమావతి, జిల్లా రిసోర్స్ పర్సన్ నాగభూషణరావు, జోనల్ సూపర్వైజర్ సుధాకర్, లక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

కూన రవికుమార్ అవినీతి బట్టబయలు..!

చింతాడ రవికుమార్ బహిరంగ సవాలుకు తోకముడిచిన కూన రవికుమార్!

విశాలాంధ్ర - ఆమదాలవలస : వందలాది మంది ప్రజల సమక్షంలో ఆమదాలవలస నడిబొడ్డున కూన రవికుమార్ భూకబ్జాలు, ఇసుక దందాలు అవినీతి బట్ట బయలయింది. చింతాడ రవికుమార్ సోమవారం ఆహ్వానించిన బహిరంగ చర్చకు కూన రవికుమార్ గానీ, ఆయన అనుచరులు గాని ఎవరూ వేదిక ప్రదేశానికి కానరాలేదు. ప్రజలు పత్రికా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా ఎదురుగా కూన రవికుమార్ తాను అధికారంలో ఉన్నప్పుడు చేసిన భూకబ్జాలు, ఇసుక దందాలు ఆధారాలతో సహా చింతాడ రవికుమార్ డాక్యుమెంటులతో వివరించారు. విశాఖపట్నం సిటీ మధ్యలో గల, కప్పరాడు రెవెన్యూ సర్వే నెంబరు - 9/5 లో అక్రమంగా 200 కోట్లు విలువ గల 2.5 ఎకరాల కొండను త్రవ్వి కూన రవి కుమార్ ఆక్రమించాడని అలాగే సరుబుజ్జిలి మండలం, వెన్నెలవలస గ్రామంలో గల 102 ఎకరాల ప్రభుత్వ భూమిలో 50 ఎకరాల భూమిని కూన రవికుమార్ పేరు మీద, మరో 50 ఎకరాలు తన భార్య ప్రమీల పేరు మీద ధరకాస్తు చేసు కున్నారు. అలాగే ఆమదాలవలస పోలీస్ స్టేషన్ ప్రక్కన గల 20 కోట్ల విలువైన స్థలాన్ని తెలుగు దేశం పార్టీ ఆఫీస్ పేరుతోకాజేయాలని ప్రత్నించిన తాలూక పత్రాలను సాక్ష్యాధారాలతో చింతాడ రవికుమార్ బయట పెట్టారు. అలాగే 2014-19 మధ్యన కూన రవికుమార్ చేసిన ఇసుక దందా లు, ఆయన ప్రతీ రిచ్ వద్ద అక్రమంగా తన వాటాలు వ్రాయించిన తాలూకా ఆధారాలు బహిర్గతం చేయటం జరిగింది. ఆమదాల వలసలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చర్చా వేదికలో దాదాపు 250 మంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నియోజక వర్గ పరిధిలో గల నాలుగు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సాయంత్రం 4.00 గం?ల నుండి 6.00గం,,లు వరకు వేదిక వద్ద ఎదురుచూసి, జై జగన్, జై జగన్ నినా దాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు గూర్చి చర్చించి, ఎవరైనా జగనన్న పై పరుష పదజాలంతో విమర్శిస్తే వాళ్ళు ఎంతటి వారైనా గ్రామాల్లో తిరగనివ్వబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిగురు పల్లి రవికుమార్, ముద్దాడ ఈశ్వరరావు, బత్తుల లక్ష్మణరావు, ధవళ శ్యామ్, దానేటి రామ్మోహన్ రావు,గురుగుబెల్లి తేజేశ్వరరావు, దూబ సురేష్ కుమార్, కెప్టెన్ రామారావు, గురుగుబెల్లి తులసీ రావు, బొడ్డేపల్లి నర్సింగరావు, సైరిగాపు శ్రీనివాసరావు, గురుగుబెల్లి జగన్నాథం పాల్గొన్నారు.

పాతపట్నంలో వన్టైం ఎమ్మెల్యేలే అధికం..

రెండు సార్లు మించి ఎమ్మెల్యే అయినవారు ఇద్దరే
ఆ క్రెడిట్ లుకలాపు, సీనియర్ కలమటలదే ...!


మాజీ ఎమ్మెల్యే లుకలాపు

విశాలాంధ్ర - కొత్తూరు : ఎన్నికలుకు ఇంకా ఏడాదిన్నర సమయమున్నా జిల్లాలోని మిగతా నియోజకవర్గాలకు బిన్నంగా పాతపట్నం నియోజక వర్గంలో తాను రానున్న ఎన్నికల్లో పోటీకి సై అంటూ వైసీపీ నుండి ఇద్దరు, టీడీపీ నుండి ఒకరు పార్టీల పేరు చెప్పుకొని ఊరు వాడ కలియ తిరుగుతున్నారు. ఇంకొక నేత ఏ పార్టీ అని బైటపడక తాను కూడా రానున్న ఎన్నికల్లో పోటీలో ఉంటానంటూ తిరుగుతున్నారు. తాము ఎమ్మెల్యే అయితే ప్రజలకు, నియోయజకవర్గానికి ఏమి చేద్దాం చెబుతూ ప్రింటు చేసిన రంగురంగుల కర పత్రాలను గ్రామాల్లో పంచి పెడుతున్నారు. ఈ విధంగా పాతపట్నం నియయోజకవర్గంలో ఎన్నికల వేడిని రగి లించారు. ఈ పరిణామాలు నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం ఏర్పాటయిన నాటి నుంచి (1952) నేటి వరకు ఎన్నికల పరిణామాలను విశాలాంధ్ర. పాఠకుల ముందు ఉంచే ప్రయత్నమే ఈ రాజకీయ కథనం

ఏడు దశాబ్దాల పాతపట్నం నియజిక వర్గ ఎన్నికల చరిత్రలో 16 సార్లు (ఉప, మధ్యంతర ఎన్నికలు కలుపుకొని) ఎన్నికలు జరగగా ఇద్దరు మాత్రమే రెండు సార్లు, అంతకు మించి ఎమ్మెల్యేలుగా ఎన్నికైనారు. మరో 9 మంది మాత్రమే వన్టైం ఎమ్మెల్యేలేగా మిగిలారు. వారెవరో 1952 తొలి సారి జరిగిన ఎన్నికల్లో లుకలాపు లక్ష్మణదాస్ (కాంగ్రెస్) ఎమ్మెల్యే అయ్యారు. ఆ తరువాత 1955 (మధ్యంతర ఎన్నికలు) 1962 ఎన్నికల్లో లుకలాపు ఎమ్మెల్యేగా అయ్యి హేట్రిక్ సాధించారు. ఇక రెండో నాయకులు కలమట మోహన్ రావు. 1978లో ఇండిపెండెంట్గా పోటి చేసి గెలిచి తొలిసారిగా అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగు పెట్టారు. ఆ తరువాత 989 , 1994, 1999, 2004 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి మొత్తం ఐదు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. ఇక ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు మండా పెంటంనాయుడు, పోతుల గున్నయ్య, ధర్మాన నారాయణరావు, చుక్కా పగడాలమ్మ, శత్రు చర్ల విజయ రామరాజు వీరందరు కాంగ్రెస్, తోట తులసీదాస్ నాయుడు (టీడీపీ) నందమూరి లక్ష్మిపార్వతి (ఎన్టీఆర్ఎల్పి) కలమట వేంకట రమణ (వైసిపి) రెడ్డి శాంతి (వైసీపీ)లు. ఇందులో ధర్మాన నారాయ ణరావు, శత్రు చర్ల విజయరామరాజు, కలమట వేంకటరమణలుకు



రెండు సార్లు ఇక్కడ నుండి పోటీ చేసిన అవకాశం వచ్చినా ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు, మరి ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతికి రెండో సారి టికెట్ ఇవ్వొద్దన్న. వ్యతిరేకత విమర్శలు నియోజకవర్గ వైసీపీలోని ఒక వర్గం నుండి బహిరంగంగానే వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో వైసీపీ టికెట్ గురించి ఆ పార్టీకి చెందిన ఇద్దరు, ముగ్గురు స్థానిక నాయుకులు గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శాంతికి వైసీపీ టికెట్ దక్కుతుందా? కొత్త వారికి ఇస్తారా? వేచి చూడాలి. అదే విధంగా టీడీపి టికెట్ విషయంలో కూడా కొంత సందిగ్ధ పరిస్థితి వుంది, వేరే నేత ఒకరు రానున్న ఎన్నికల్లో టీడీపి టికెట్ తనకె వస్తుందంటూ ఊరు వాడ తిరుగుతున్నారు. అయితే ప్రస్తుత టీడీపి పాతపట్నం ఇంచార్జీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కలమట వేంకటరమణ దక్కే అవకాశాలెక్కువుగా ఉన్నాయి. మరి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

తిలక్ను పరామర్శించిన ఎంపీపీ, జడ్పీటీసీ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ తల్లి పేరాడ సత్యమమ్మ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందడంతో స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావులు సోమవారం తిలక్ను, వారి కుటుంబసభ్యులను పరామర్శించి అమె మృతికి గల కారణాలు తెలుసుకొని అమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే యలమంచిలి ఎంపీటీసీ హనుమంతు గోవింద, నేతింటి సింహాచలం, సింగుపురం వినోద్, కాళ్ళ గణపతి తదితరులు అమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కాగా మండలంలో గల పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తిలక్ను పరామర్శించారు.

26న ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు

విశాలాంధ్ర - కవిటి : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలలో భాగంగా బొరివంక గెస్ట్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఉత్తరాంధ్ర స్థాయి పాటల పోటీలు బొరివంక గ్రామంలో ఎస్ ఎస్ ఎస్ కళ్యాణ మండపం లో నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు ప్రతి గాయకుడు డివోషనల్ రౌండ్, వెస్ట్రన్ రౌండ్, క్లాసికల్ రౌండ్ అనే మూడు విభాగాలలో పాల్గొనాలని తెలిపారు. వాయిద్య సహకారాలు, కరోకే ట్రాక్స్, శృతి బాక్స్ లకు అనుమతి ఉంటుందని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని అన్నారు. పోటీలలో పాల్గొనేవారు ఈనెల 25వ తేదీలోగా తమ వివరాలను అందజేయాలని కోరారు.పూర్తి వివరాలకు 7010942287, 9502455921 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

హరిశ్చంద్రపురంలో ఘనంగా లక్షదీపారాధన

విశాలాంధ్ర- కోటబొమ్మాళి: మండలం చిన్న హరిశ్చంద్రపురం గ్రామం శ్రీపంచదామక్షేత్రంలో కార్తీక నాల్గొవ సోమవారం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు ఉప్పాడ కనకరాజు ఆద్వర్యంలో వేద పండితులు బంకుపల్లి సుబ్రమణ్యశర్మ ఆద్యక్షతన సమతానంద స్వామిజీ నెల్లిమర్ల శ్రవణ చైతన్యానంద చిన్నస్వామిజీ అనుగ్రహ భాషాణం వారిచే లక్ష దీపారాధన, లక్షబిల్వార్చన మరియు మహారుద్రాభిషేకం సోమవారం రాత్రి ఘనంగా నిర్వ హించారు. మండలంలో ఉన్న చుట్టూ గ్రామాలనుంచి సుమారు 10వేలు మహిళభక్తులు ఈ దీపారాధన, లక్షబిల్వార్చనలో పాల్గొని లక్ష దీపాలను వెలిగించారు. దీంతో ఈ ప్రాంతమంత దీపాలతో వెలుగులను వెదజల్లుతూ కనులకు ఇంపుగా కనిపించింది. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్ష శివలింగాలకు, కాశీక్షేత్రం నుంచి తెప్పించి అఘోరీలచే ప్రతిష్ఠ గావించబడిన స్పటిక లింగంకు 1001 రకముల అభిషేక ద్రవ్యములతో మహారుద్రాభిషేకం వేదపండితులు మరో ఐదుగురు పురోహితులు భక్తులతో పాటు అప్పయ్య, శివ, అంజనేయ స్వాములు, భవాని స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా సాధు ప్రసాద్వరేణ్యం గారిచే భక్తి ప్రవచనములు బోధించారు.

జీవో 52ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - పలాస/మందస : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో నెం.52ను రద్దు చేయాలని ఆదివాసీ ఐక్య పోరాట సమితి అధ్యక్షులు సవర రాంబాబు డిమాండ్ చేశారు. పలాస మండలం లొత్తూరు పంచాయితీలో, మందస మండలం గడ్డివీధి, రామరాయి, గోపిటూరు, కొయ్యాడవీధి గ్రామాల్లో జీవో నెం.52ను రద్దు చేయాలని నిరసన, ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ జె.సి శర్మ ఏకసభ్య కమిషన్ నివేదిక బహిర్గతం చేయాలని, భావితరాల గిరిజన భవిష్యత్తు కోసం ప్రతీ ఒక్కరు పోరాటాలని అన్నారు. కార్యక్రమంలో సవర జగన్నాయకులు, వి.ఈశ్వరరావు, లోకేష్, రామారావు, ఆనందరావు, కామయ్య, జగన్, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - మందస : అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్సు యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.సుదర్శనం పిలుపునిచ్చారు. యూనియన్ మందస ప్రాజెక్టు మహాసభ సిఐటియు కార్యాలయంలో కె.హేమలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్వాడీలకు 26వేల రూపాయలు వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యూటీ పించను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్ష్మీనారాయణ, ఎన్.గణపతి, కె.హేమలత, ఎన్.హైమావతి, సునీత వండా, తులసి, రాజేశ్వరి, కె.ప్రభావతిలు పాల్గొన్నారు.

గ్రంధాలయాధికారులు పనితీరు భేష్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మండలంలో కల నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంధాలయాల అధికారులు బి. రూపావతి, కె.కృష్ణారావు ల పనితీరు భేష్ అని జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ సువ్వారి సువర్ణ అన్నారు. సోమవారం ఆయా గ్రంధాలయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా గ్రంధాలయాల వారోత్సవాలు సందర్భంగా, ప్రాధాన్యత తెలియజేస్తూ నిర్వహించిన, వివిధ రకాల పోటీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులుతో వివరించే కార్యక్రమం బాగా చేశారని అన్నారు. ఈ సందర్భంగా నౌపడ గ్రంధాలయాధికారిణి రూపావతి కి దుస్సాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బర్ర రాజేశ్వరావు, అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం... ప్రాణదానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : రక్తదానముతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చు అని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఈ జగన్మోహన్రావు అన్నారు. ఎచ్చెర్ల లోని శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాలలో ఈనెల 21 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర సమయాల్లో రక్తదాన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఈవి నాగోజి వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ తారకరామారావు, కళాశాల ఫార్మా డి హెచ్ఓడి డాక్టర్ పైల బానోజీరావు, రెడ్క్రాస్ కోఆర్డినేటర్ బి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 52 మంది రక్తదానం చేశారు .

ఈక్రాప్ రశీదులను రైతులు విధిగా పొందాలి



విశాలాంధ్ర - సోంపేట : ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఈక్రాప్ రశీదును విధిగా పొందాలని సోంపేట వ్యవసాయ సహాయకులు కె.జగన్మోహన్రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఈ మండలం రుషికుద్ద గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయాధికారి బి.నర్సింహ మూర్తితో కలిసి రైతులకు రశీదులను అందజేశారు. ధాన్యం విక్రయం, పంటల బీమా, తదితర అంశాలకు ఈక్రాప్ రశీదు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక్కడ సాగవుతున్న ఎంటియు 1318, ఎంసిఎం 100 వరి పంటను పరిశీలించి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

సామాజిక తనిఖీల ప్రజా వేదిక వాయిదా

విశాలాంధ్ర- ఎచ్చెర్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనుల సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజావేదిక కార్యక్రమం ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుమార్ పట్నాయక్ తెలిపారు. వాస్తవానికి ఈనెల 23న జరగాల్సి ఉందని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు చెప్పారు.

జనసేన పార్టీకి ఒక్క అవకాశం కల్పించండి : చైతన్య

విశాలాంధ్ర - మెళియాపుట్టి : 2024లో జరగనున్న ఎన్నికల ప్రక్రియలో పాతపట్నం నియోజకవర్గం నుంచి తనను జనసేన పార్టీ అభ్యర్థిగా ఒక అవకాశం కల్పించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గేదెల చైతన్య కోరారు. మండలంలో మర్రిపాడు సీ పంచాయతీలో గల జలకలింగుపురం, సవర మర్రిపాడు గ్రామాలలో ఇంటింటికి తిరిగి జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ వలస, వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలని కోరుతూ మరింతగా ప్రజలకు సేవ చేసేందుకు జనసేన పార్టీ లోనున్న తనకు ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పించాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తను సంపాదించిన డబ్బులులలో కౌలురైతుకు వేలాది రూపాయలు చొప్పున సుమారు 30 కోట్ల పైన ప్రజలకు పంపిణీ చేశారన్నారు. 2024 ఎన్నికలలో ప్రజలందరూ కూడా జనసేన పార్టీకి గెలిపించ మని కోరారు. ఈ పర్యటనలో చైతన్యతో పాటు ఆ పార్టీ నాయకులు దుక్క బాలరాజు, కురమన పాపారావు యాదవ్, రాణా జనార్ధనరావు, సేనాపతి సంతోష్ కుమార్, పత్రీ మణికంత, పిట్ట హరికృష్ణ, సవర రామమూర్తి, రజన మోహన్, యువజన సంఘం అధ్యక్షులు మజ్జి సతీష్ కుమార్, బుద్ధ మాధవరావు, కిరణ్ కుమార్, చింతల ప్రశాంత్, పెద్దింటి రాముడు, సవర వాసు తదితరులున్నారు.

శ్రీముఖలింగానికి భక్తులు తాకిడి

విశాలాంధ్ర - జలుమూరు : దక్షిణ కాశీగా పేరుందిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో కార్తీక మాసం ఆఖరి సోమ వారం ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో దర్శించకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ వారు దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా పులిహోరా పొట్లాలు వచ్చిన ప్రతీ భక్తునికి పంపిణీ చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ తెలిపారు.

శ్రీనివాస ప్రార్ధన మందిరంలో సహస్ర తులసీదళార్చన

విశాలాంధ్ర - ఎచ్చర్ల : ఎచ్చెర్ల లోని శ్రీనివాస ప్రార్ధన మందిరంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్ర తులసీదళార్చన సోమ వారం ఘనంగా నిర్వ హించారు. స్వామిని దర్శించేందుకు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. మధ్యాహ్నం కార్తీక మాసం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

పాతపట్నంలో బలపడని జనసేన...! దృష్టి సారించని ఆ పార్టీ పెద్దలు

విశాలాంధ్ర - కొత్తూరు : శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోనికవర్గంలో జనసేన పార్టీ బలపడలేదు 2019 ఎన్నికల్లో ఈ నియోనికవర్గం నుండి స్థానికుడు యువకుడు గెదల చైత్యన జనసేన అభ్యర్థి గా పోటి చేశారు. ఈ ఎన్నికల్లో. ఓటమి చెందినప్పటికి, పోటీలో నున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీల కంటే జనసేన కు.....కాస్త ఎక్కువ ఓట్లు వచ్చాయి, పాతపట్నం నియోజక వర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సామాజిక వర్గం గణనీయంగా ఉన్నప్పటికీ 2019 తరువాత ఈ నియజిక వర్గంలో ఆ పార్టీ బలపడ లేదని చెప్పాలి. పవన్ కళ్యాణ్ అభిమానులు .రాజకీయం గా అభిమానించే యువత చాలా వరకు వుంది, అప్పుడప్పుడు పార్టీ పరంగా ఇక్కడ జనసేన కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్న అవి బలపడడానికి దోహద పడలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికలు మరో ఏడాది తరువాత ఎప్పుడైనా రావొచ్చు. ఈ తరుణంలో



పాతపట్నం నియజిక వర్గంలో జనసేన పార్టీ లో ఆ నాయు కుల్లో గాని స్థానిక కార్యకర్తల్లో గాని అంత గా కదలిక లు కనిపించడంలేదు. రానున్న ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో .వైసీపీ ,టీడీపి పార్టీల నుండి పోటీ చేయడానికి పలువురు ఆశాహవులు ఆయాపార్టి ల టిక్కెట్ లు కోసం ఎవరి ప్రయత్నాలు వారు జోరుగా సాగిస్తున్నారు. వీరు నియోనికవర్గం లో తమ కు టికెట్ వస్తే నియోజకవర్గం అభివృద్ధికి ఏమి చేసేది వివరిస్తూగ్రామాల్లో కరపత్రాలు ను పంపిణీ చేస్తున్నారు. ఈ తరుణంలో జనసేన పార్టీ టికెట్ కావాలని ఏ నాయుకుడు ఇంత వరకు ముందుకు రాలేదు, ఇందుకు కారణం ఈ నియజిక వర్గంలో జనసేన పార్టీఉన్న కొద్దిపాటి నాయకులు, కార్యకర్తలు స్తబ్దత గా ఉండ డమే ! 2019 ఎన్నికల్లో ఈ నియోజ కవర్గం నుండి జన సేన అబ్యర్ధి గా గెదల చైతన్య పోటి చేశారు. చైతన్య యువకుడు, విద్యాధికుడు బాగా మాట్లాడగలరు. అయితే ఎన్నికల అనంతరం కారణాలేవైనా కావచ్చు ఇక్కడ .పార్టీని విస్తరించ లేకపోయేరు. ఇప్పుడు రాబోయే ఎన్నికల్లో పాతపట్నం నుండి గతంలో పోటీ చేసి ఓటమి చెందిన గెదల చైతన్య ఆ పార్టీ నియోజ క వర్గ ఇంఛార్జి గా ఉన్నారు. రాబోయా ఎన్నికల్లో ఆయనే అబ్యర్ధి గా ఉంటారా?, ఇంకెవరైనా ఉంటారా? అన్న విషయం పక్కన పెడితే. పాతపట్నం నియోజ కవర్గంలో జనసేన పార్టీ పటిష్టానికి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జిల్లా పెద్దలు, నియోజిక వర్గ బాద్యులు దృష్టి సారించ వలసిన అవసరముందని, ఆ పార్టీ అభిమానులు, విశ్లేషకులు భావిస్తున్నారు.